# ఫెడరల్ రిపబ్లిక్ ఆఫ్ జర్మని చాన్సలర్ భారత్ రాక

అక్టోబర్ 1, 2015

భారత్ మరియు జర్మని ల మధ్య జరగనున్న మూడవ అంతర్-ప్రభుత్వ సంప్రదింపుల కొరకు ఫెడరల్ రిపబ్లిక్ ఆఫ్ జర్మని చాన్సలర్ హర్ ఎక్సెలెంసి డా. ఏంజెలా మెర్కెల్ 4-6 అక్టోబర్, 2015 లలో భారత్ రానున్నారు. ఆమెతో పాటు అనేకమంది కాబినెట్ మంత్రులతో కూడిన పెద్ద డెలిగేషన్ రానున్నది. చాన్సలర్ తో పాటు ఇంకా ఓ ఉన్నత స్థాయి బిజినెస్ డెలిగేషన్ కూడా వస్తున్నది.

రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక భాగస్వామ్యంలోని పరస్పర లాభదాయకమైన ప్రధాన రంగాలను ముందుకు తీసుకు వెళ్ళి తద్వారా భాగస్వామ్యాన్ని పటిష్ఠం చేసేందుకు రెండు దేశాల కాబినెట్లు పాల్గొంటున్న ఓ ఏకైక సదస్సు-స్థాయి చర్చ వేదిక ఈ IGC. ఏప్రిల్ 2015 లో భారత్ భాగస్వామి దేశము గా వున్న హ్యానోవర్ మెస్సే లో పాల్గొనటానికి ప్రధాన మంత్రి మోది జర్మని కు చేసిన విజయవంతమైన పర్యటన అనంతరం ఆపై స్థాయికి సంబంధాలను తీసుకువెళ్ళటానికి మూడవ IGC ప్రయత్నిస్తుంది.

చాన్సలర్ మెర్కెల్ న్యూ ఢిల్లీ కి 4 అక్టోబర్ న వస్తారు. 5 అక్టోబర్ న, రాష్ట్రపతి భవన్ లో ఆమె కు స్వాగత సత్కారం ఇస్తారు, ఆపై రాజ్ ఘాట్ సందర్శన, ఇద్దరు నేతల మధ్య అధికార సమావేశాలు మరియు రెండు డెలిగేషన్ల మధ్య అంతర్-ప్రభుత్వ సంప్రదింపులు జరుగుతాయి. చాన్సలర్ గౌరవనీయులైన రాష్ట్రపతిని వెళ్ళి కలుస్తారు. విదేశాంగ మంత్రి శ్రీమతి సుష్మా స్వరాజ్ జర్మన్ విదేశాంగ మంత్రి డా. ఫ్రాంక్ వాల్టర్ స్టెయిన్మెయిర్ తో సమావేశమవుతారు మరియు చాన్సలర్ ను వెళ్ళి కలుస్తారు.

ప్రధాన మంత్రి మోది మరియు చాన్సలర్ మెర్కెల్, రక్షణ, భద్రత, విద్యా, పునరుత్పాదక శక్తి, ఉన్నత స్థాయి టెక్నాలజి తయారీ, నైపుణ్య అభివృద్ధి, సైన్స్ మరియు టెక్నాలజి,

రైల్వే, జలము మరియు వ్యర్థ పదార్థాల నిర్వహణ, పట్టణాభివృద్ధి మరియు వ్యవసాయ రంగాలలో ద్వైపాక్షిక సహకారాన్ని పటిష్టం చేయటం తో సహా పరస్పర ఆసక్తి కలిగిన విస్తృతాంశాలపై చర్చలు జరుపుతారు. వారు ఇంకా ఇరువురికీ సాధారణమైన ప్రాంతీయ మరియు విశ్వ సంబంధిత సమస్యలపై అభిప్రాయాలు పంచుకుంటారు.

6 అక్టోబర్ న చాన్సలర్ మరియు ప్రధాన మంత్రి బెంగళూరు సందర్శించి ఇండస్ట్రీ 4.0 పై NASSCOM నిర్వహిస్తున్న ఒక బిజినెస్ కార్యక్రమములో పాల్గొంటారు మరియు జర్మన్ కంపెనీ M/s Bosch లోని ఆవిష్కరణ మరియు నైపుణ్య కేంద్రాలను సందర్శిస్తారు.

భారత్ మరియు జర్మని 2001 నుండి వ్యూహాత్మక భాగస్వాములు. యూరోపియన్ యూనియన్ లో జర్మని భారత్ కు అతిపెద్ద వాణిజ్య భాగస్వామి మరియు భారత్ లో ఏడవ పెద్ద విదేశీ పెట్టుబడిదారు. తయారీ, నిపుణత, ఉన్నత స్థాయి సాంకేతిక పరిజ్ఞానం, శుద్ధమైన శక్తి, జలము మరియు వ్యర్థ పదార్థాల నిర్వహణ వంటి రంగాలలో జర్మని యొక్క పేరొందిన యోగ్యతలు అనేక ప్రధాన రంగాలలో ఇరువురి మధ్య గట్టి భాగస్వామ్యాలకు పునాది వేయగలవు. భారత్ మరియు జర్మని ల మధ్య గట్టి వ్యూహాత్మక, రాజనైతిక మరియు ఆర్థిక భాగస్వామ్యాన్ని పటిష్టం చేయడానికి ఈ పర్యటన మంచి అవకాశాన్ని ఇస్తుంది.

న్యూ ఢిల్లీ
అక్టోబర్ 1, 2015